

పెద్దపల్లిలో గొర్రెల యూనిట్‌ను పంపిణీ చేస్తున్న మంత్రి కేటీఆర్



పెద్దపల్లిలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తూ..

# ప్రగతి పండుగ

- పెద్దపల్లి జిల్లాలో ఒకే రోజు ₹360 కోట్ల పనులకు మంత్రి కేటీఆర్ అంకురార్పణ

- గోదావరిఖనిలో ₹210, పెద్దపల్లిలో ₹150 కోట్ల పనులకు శ్రీకారం
- ఐటీ, ఇండస్ట్రియల్ పార్కులకు శంకుస్థాపన
- ఖురూజ్ కమ్మీ పట్టాలు, 58, 59,76 జీవోల ద్వారా ఇంటి పట్టాలు పంపిణీ

రాష్ట్ర ఐటీ, మున్సిపల్, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ పెద్దపల్లి జిల్లా పర్యటన ఆదివారం ఉత్సాహంగా సాగింది. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, పట్టాలు, ప్రొసీడింగ్‌లు, చెక్కుల పంపిణీ, సభలతో ఆద్యంతం పండుగను తలపించింది. ఆదివారం గోదావరిఖని, పెద్దపల్లిలో పర్యటించిన అమాత్యుడు, రామగుండం నియోజకవర్గంలో ₹210 కోట్ల పనులు, పెద్దపల్లి నియోజకవర్గంలో ₹150 కోట్లు చేపట్టిన, చేపడుతున్న పనులకు అంకురార్పణ చేశారు. గోదావరిఖనిలో ఐటీ పార్కు, అంతర్గాంలో ఇండస్ట్రియల్ పార్కులకు సంబంధించి శిలాఫలకాలను ఆవిష్కరణతోపాటు ఖురూజ్ కమ్మీ పట్టాలు, 58, 59,76 జీవోల ద్వారా లబ్ధిదారులకు ఇంటి పట్టాలు అందించి దశాబ్దాల కలను నెరవేర్చారు.

-పెద్దపల్లి, అక్టోబర్ 1 (నమస్తే తెలంగాణ)

పెద్దపల్లి, అక్టోబర్ 1(నమస్తే తెలంగాణ): రాష్ట్ర ఐటీ,మున్సిపల్, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ ఆదివారం పెద్దపల్లి జిల్లాలో పర్యటించారు. రామగుండం నియోకవర్గంలో ₹210కోట్ల పనులు, పెద్దపల్లి నియోజకవర్గంలో మరో 150కోట్ల పనులకు సంబంధించి శంకుస్థాపనలు చేశారు. ఆయాచోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, పట్టాలు, ప్రొసీడింగ్‌ల పంపిణీ కార్యక్రమాలతో అమాత్యుడి పర్యటన ఆద్యంతం పండుగలా సాగగా, జిల్లాప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### రామగుండంలో ₹210కోట్ల పనులకు శంకుస్థాపన

మంత్రి కేటీఆర్ మధ్యాహ్నం 2.50 గంటలకు గోదావరిఖనిలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియానికి చేరుకున్నారు. గోదావరిఖనిలో ఐటీ పార్కు, అంతర్గాంలో ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణ పనులకు సంబంధించి అక్కడే ఏర్పాటు చేసిన శిలాఫలకాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ₹100 కోట్ల టీయూఎఫ్ఐడీసీ నిధులతో చేపట్టే అభివృద్ధి పనుల పైలాన్‌తో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఖురూజ్‌కమ్మీ భూములకు సంబంధించి 600 మంది పెద్దంపేట్, రాయదండి ప్రజలకు హక్కు పత్రాలు అందించారు. జీవో 76 ద్వారా సింగరేణి స్థలాల్లో అనేక ఏండ్లుగా జీవిస్తున్న కుటుంబాలకు, 58, 59జీవో ద్వారా మున్సిపల్ కార్పొరేషన్, రెవెన్యూ స్థలాల్లో అనేక ఏండ్లుగా నివాసముంటున్న వారికి ఇంటి పట్టాలు ఇచ్చారు. అలాగే, గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్, 3425 మందికి ₹4వేల చొప్పున ఆసరా పింఛన్లు పంపిణీ చేశారు.

### పెద్దపల్లిలో ₹150 కోట్ల పనులకు

రామగుండం పర్యటన తర్వాత సాయంత్రం 4 గంటలకు పెద్దపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానానికి మంత్రి కేటీఆర్ చేరుకున్నారు. మొదటగా ఆర్ అండ్‌బీ రోడ్ల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. తర్వాత ₹కోటితో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో ₹25 కోట్ల టీఎఫ్ఐడీసీ నిధులతో రోడ్లు, డ్రైనేజీల పనులు, జిల్లా కేంద్రంలోని ₹50 లక్షల నిధులతో నిర్మించిన అమర్‌నగర్ జంక్షన్, రోడ్ డివైడర్స్, సెంట్రల్ లైటింగ్స్‌ను ప్రారంభించారు. మున్సిపల్ పరిధిలోని 36 వార్డుల్లో ₹25 కోట్ల టీఎఫ్ఐడీసీ నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ₹100 కోట్లతో నిర్మించనున్న పనులను ప్రారంభించారు. అనంతరం గృహలక్ష్మి, దళితబంధు లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్‌ను అందజేశారు. ఆ తర్వాత మున్సిపల్ చెత్త వాహనాలను ప్రారంభించారు.

# స్వరాష్ట్రంలోనే క్రీడారంగ అభివృద్ధి

- పల్లెల్లోనూ సింథటిక్ ట్రాక్‌ల ఏర్పాటు ఘనత ప్రభుత్వానిది
- క్రీడలతో శారీరక, మానసికోల్లాసం
- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్
- రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్ పోటీలు ముగింపు
- ఓవరాల్ చాంపియన్‌గా నల్గొండ




అథ్లెటిక్స్ పోటీల ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి గంగుల

కొత్తపల్లి, అక్టోబర్1: ఉమ్మడి పాలనలో క్రీడారంగం కుదేలైందని, స్వరాష్ట్రంలో క్రీడాభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తున్నదని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. జిల్లా కేంద్రం సమీపంలోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో రెండ్రోజులుగా జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తొమ్మిదో తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల ముగింపు సమావేశం ఆదివారం రాత్రి జరుగగా, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విజేతలకు ట్రోఫీలు, పతకాలను ప్రదానం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో మారుమూల ప్రాంతాల్లో కూడా సింథటిక్ ట్రాక్‌ను ఏర్పాటు చేసిన ఘనత ప్రభుత్వానిదన్నారు. ఫలితంగా మన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయస్థాయిలో సత్తా చాటుతున్నారన్నారు. క్రీడలతో శారీరక, మానసిక అభివృద్ధి జరుగుతున్నదని, తద్వారా విద్యార్థులు చదువులోనూ రాణిస్తారన్నారు. తల్లిదండ్రులు క్రీడల్లోనూ ప్రోత్సహించాలన్నారు. నగర మేయర్ వై సునీల్‌రావు మాట్లాడుతూ నేటి ఓటమే రేపటి గెలుపునకు నాంది కావాలన్నారు. కార్పొరేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామన్నారు. రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలను ఘనంగా నిర్వహించిన నిర్వాహకులను మంత్రి అభినందించారు. రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సారంగపాణి మాట్లాడుతూ జిల్లాలో రాష్ట్రస్థాయి పోటీలను ఘనంగా నిర్వహించారరని, ఇక్కడ ప్రతిభ చూపిన క్రీడాకారులను 15, 16, 17 తేదీల్లో హన్మకొండలో జరిగే దక్షిణ భారత అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక చేశామన్నారు. జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు నందెల్లి మహిపాల్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుంచి 1220 మంది క్రీడాకారులు హాజరయ్యారని, వీరికి రెండు రోజులపాటు ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పించామన్నారు. డీవైఎస్‌వో కీర్తి రాజవీరు, రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షు లు స్టాన్లీ జోన్స్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్ర ధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి, ఉపాధ్యక్షు లు తుమ్మల రమేశ్‌రెడ్డి, జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ కార్యదర్శి నందెల్లి మహిపాల్, కడారి రవి, పెటా బాధ్యులు యూనిష్ పాష, వీర్‌పాల్ ఉన్నారు.

### ఓవరాల్ చాంపియన్ నల్లగొండ

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో నల్గొండ జిల్లా బాలబాలికలు 101 పాయింట్లతో ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను సాధించారు. అండర్ – 14 బాలికల విభాగంలో 8 పాయింట్లు సాధించిన హన్మకొండ, ఖమ్మంలకు సంయుక్త చాంపియన్ షిప్‌ను, బాలుర విభాగంలో 20 పాయింట్లు సాధించిన ఆదిలాబాద్‌కు చాంపియన్‌షిప్‌ను ప్రదానం చేశారు. అండర్ – 16 బాలికల విభాగంలో 22 పాయింట్లు సాధించి నల్గొండ, బాలుర విభాగంలో 17 పాయింట్లు సాధించి నల్గొండ జట్లు చాంపియన్‌షిప్‌ను అందుకున్నాయి. అండర్ – 18 బాలికల విభాగంలో 31 పాయింట్లతో భద్రాద్రి కొత్తగూడెం, బాలుర విభాగంలో 24 పాయింట్లతో ఖమ్మం జట్లు చాంపియన్ షిప్‌లు సాధించారు. అండర్ – 20 బాలికల విభాగంలో 18 పాయింట్లతో నాగర్ కర్నూల్ బాలుర విభాగంలో 26 పాయింట్లతో రంగారెడ్డి జట్లు చాంపియన్‌షిప్‌లను అందుకున్నాయి.

# యువత కీలక భూమిక పోషించాలి

- గడప గడపకూ ప్రభుత్వ పథకాలను వివరించాలి • మంత్రి కొప్పుల ఈశ్వర్
- 20 మందితో బీఆర్ఎస్‌వై బృందం • మండల కోర్డినేటర్‌గా ఆకారి సత్యం



పార్టీ మండల యూత్ కోర్డినేటర్ సత్యంకు నియామకపత్రం అందిస్తున్న మంత్రి ఈశ్వర్

ధర్మారం, అక్టోబర్ 1: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో యవత పాత్ర కీలకమని మంత్రి కొప్పుల ఈశ్వర్ అభిప్రాయపడ్డారు. ఎన్నికల నేపథ్యంలో మంత్రి ఈశ్వర్ నేతృత్వంలో బీఆర్ఎస్‌వై మండల బృందాన్ని ఏర్పాటు చేశారు. యూత్ కోఆర్డినేటర్‌గా ఆకారి సత్యం (బొట్లవనపర్తి), సభ్యులుగా మిట్ట భరత్ (నంది మేడారం), సంకసాని సతీశ్‌రెడ్డి (గోపాల్‌రావుపేట), రామడుగు గంగారెడ్డి (కటికెనపల్లి), పంబాల మధూకర్ (నర్సింహులపల్లి), బొంగాని సత్యనారాయణ ( బుచ్చయ్యపల్లి), భైరి సురేశ్( రచ్చపల్లి), కోల శ్రావణ్(పత్తిపాక), కల్లెం నరేందర్‌రెడ్డి (ఎర్రగుంటపల్లి), ఐతరవేని రమేశ్ (న్యూ కొత్తపల్లి), ఇజ్జగిరి రమేశ్ (న్యూ కొత్తపల్లి), దేవి రాజేందర్ (ధర్మారం), మందపల్లి తిరుపతి(చామనపల్లి), పుట్ట కుమార్ (బొమ్మారెడ్డిపల్లి), బండి శ్రీకాంత్ (దొంగతుర్తి), బద్దం వెంకట్‌రెడ్డి (నర్సింగాపూర్), అన్నాడి మహిపాల్ రెడ్డి( పత్తిపాక), సింగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి(బొమ్మారెడ్డిపల్లి), ఎండీ అజాం బాబా, దేవి అజయ్ (ధర్మారం), సిరికొండ కుమార్ (ఖిలావనపర్తి)ని నియమించారు. ఆదివారం కరీంనగర్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నంది మేడారం ప్యాక్స్ చైర్మన్ బలరాంరెడ్డి సమక్షంలో 21 మంది బృందం సభ్యుల నియామకపత్రాలను మండల కోఆర్డినేటర్ సత్యంకు అందజేశారు. ఈసందర్భంగా మంత్రి ఈశ్వర్ మాట్లాడుతూ యూత్ నాయకులు గడపగడపకూ వెళ్లి ప్రభుత్వ పథకాలు, చేపట్టిన అభివృద్ధిని వివరించాలని సూచించారు. మూడు నెలలు రాత్రింబవళ్లు శ్రమించి పార్టీ విజయం కోసం కృషి చేయాలని కోరారు. మండలంలోని 29 గ్రామాల్లో యువతను సమాయాత్తం చేయాలని కోరారు. పనిచేసిన వారికి సముచిత ప్రాధాన్యమిస్తానని హామీ ఇచ్చారు.

## డీడీఎన్‌కు ఆలయాల ఎంపిక

- మంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మారం,సెప్టెంబర్1: జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలోని పలు ఆలయాలు ధూప దీప నైవేద్యాల పథకం కింద ఎంపికైనట్లు రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, వృద్ధులు, దివ్యాంగులు, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ధర్మారం మండలం నంది మేడారంభక్త మార్కండేయ, ధర్మారంలోని హనుమాన్, న్యూకొత్తపల్లి లక్ష్మీ నరసింహస్వామి, బొమ్మారెడ్డిపల్లి భక్తాంజనేయస్వామి, బొట్లవనపర్తి సీతారామాంజనేయ స్వామి ఆలయాలు, పాలకుర్తి మండలం ఉండెడ శివపాంచ జన్య అభయాంజనేయస్వామి ఆలయం, పెద్దపల్లి మండలం రొంపికుంట భక్తాంజనేయ స్వామి గుడి ఎంపికైనట్లు వెల్లడించారు. ధూప దీప నైవేద్యాల పథకం కింద ఆలయాల ఎంపికకు కృషి చేసిన మంత్రి ఈశ్వర్‌కు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

# పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలు

- నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే సుంకెకు కృతజ్ఞతలు
- బీజేపీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి



మాట్లాడుతున్న బీజేపీ ఎంపీటీసీ, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి

చొప్పదండి, అక్టోబర్1: తెలంగాణ ప్రభు త్వం అమలు చేస్తున్న పథకాలపై బీజేపీ ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి ప్రశంసలు కురిపించారు. కేసీఆర్ సర్కారు పార్టీలకతీతంగా స్కీం లను వర్తింపజేస్తున్నదని కొనియాడారు. ఆదివారం కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం రాగంపేటలో ఎమ్మెల్యే పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బీజేపీకి చెందిన రాగంపేట ఎంపీటీసీ, కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృ ష్ణారెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణ సిద్ధించిన తర్వాతనే పల్లెలన్నీ బాగుపడ్డాయన్నారు. రాగంపేటలో రూ.3కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టిన ఎమ్మె ల్యే సుంకెకు కృతజ్ఞతలు తెలిపారు.

# వరకట్న దాహానికి వివాహిత బలి

- అత్తింటివారి వేధింపులు భరించలేక ఎస్సారెస్పీ కాలువలో దూకి ఆత్మహత్య

మేడిపల్లి, అక్టోబర్ 1: వరకట్న దాహానికి మరో అబల బలైపోయింది. అత్త, మామ, భర్త వేధింపులు భరించలేక ఎస్సారెస్పీ కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్నది. మేడిపల్లి ఎస్ఐ చిరంజీవి వివరాల ప్రకారం..మేడిపల్లికి చెందిన కొడ మేఘన (24) ను భర్త కొడ రంజిత్, అత్తామామలు కమల, గంగారెడ్డి కొంతకాలంగా అదనపు కట్నం తేవాలని వేధించారు. శనివారం సైతం కట్నం తేవాలని ఒత్తిడి తెచ్చారు. దీంతో మనస్తాపం చెందిన మేఘన శనివారం మేడిపల్లి మీదుగా వెళ్తున్న ఎస్సారెస్పీ కెనాల్‌లో దూకి బలవన్మరణానికి పాల్పడ్డది. పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి మేఘన మృత దేహాన్ని వెలికితీయించి పోస్ట్‌మార్టం కోసం కోరుట్ల దవాఖానకు తరలించారు. తక్కళ్లపెల్లికి చెందిన మృతురాలి తల్లి కరుక గంగు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని డీఎస్పీ వంగ రవీందర్‌రెడ్డి తెలిపారు. కాగా మేఘనకు ఇద్దరు కొడుకులు ఉన్నారు.